## ఆర్‌కెపిఎల్ టి-20 ఛాంపియన్ షిప్ క్రికెట్ పోటీలు

- విన్నర్స్‌కు రూ.లక్ష. రన్నర్స్‌కు 50వేలు


ఎస్.రమాకాంత్‌రెడ్డి

సోమందేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పెనుకొండ నియోజకవర్గ వైసీపీ నాయకులు రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌కెపిఎల్ టి-20 ఛాంపియన్ షిప్ క్రికెట్ పోటీలను ఈ నెల 21న ప్రారంభిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సుధీర్‌రెడ్డి, బాబాఫకృద్దీన్‌లు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో ఈ నెల 21 నుండి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల జట్లు ఈ నెల 18 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలలో విన్నర్‌కు రూ.లక్ష బహుమతిగా, రన్నర్స్‌కు రూ.50వేలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడా అభిమానులు, ఆర్గనై౦జింగ్ కమిటీ సభ్యులు సుధీర్‌రెడ్డి 8885851437, బాబా ఫకృద్దీన్ 9000469123, పృథ్వీరాజ్ 8886766424 నెంబర్‌కు ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా సభ్యత్వ రుసుము చెల్లించాలన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

పెనుకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త


బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రగతి గ్లోబర్ జైన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాలల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. అందరూ అనుభవించే బాల్యం నిజంగా ఆ భగవంతుడిచ్చిన అమూల్యమైన వరం అని అన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. బాలల దినోత్సవాన్ని నెహ్రూ పుట్టిన రోజే ఎందుకు జరుపుకోవాలి, నెహ్రూ జీవిత సంఘటనలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజువాణి, డైరెక్టర్స్ సాయి, సృజన, సాయి శ్రీధర్ పాఠశాలల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన సమన్వయ బాధ్యులుగా ఈడిగ కుమార్

పెనుకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త



పెనుకొండ నియోజకవర్గం జనసేన, టీడీపీ సమన్వయ బాధ్యులు జనసేన పార్టీ ఈడిగ కుమార్ ఎన్నికయ్యారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నియమించినట్లు కుమార్ మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి, సామాన్యునికి ఈ అవకాశం కల్పించడం పట్ల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా అధ్యక్షులు వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చ ఇలకం మధుసూదన్‌రెడ్డిలకు పెనుకొండ నియోజకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన కార్తిక మాసోత్సవాలు


వీరభద్రస్వామిని అలంకరించిన దృశ్యం

అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త

మంగళవారం నుంచి కార్తిక మాసంను పురస్కరించుకుని కార్తిక మాసోత్సవం ప్రారంభమైంది. అందులో భాగంగా శివాలయాల్లో వేకువ జామునే స్నానం ఆచరించి కార్తిక దీపాలను వెలిగించారు. మధూడి వీరభద్రస్వామిని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదే విధంగా శంకరేశ్వరస్వామి దేవాలయంలో స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. మండల వ్యాప్తంగా కార్తిక మాస పూజలు ప్రారంభమయ్యాయి. కార్తిక మాసంలో శివున్ని ఆరాదిస్తే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## ఘనంగా బాలల దినోత్సవం


నెహ్రూకు నివాళులు అర్పిస్తున్న గ్రంథాలయ అధికారి నాగరాజు, ఉపాధ్యాయులు

రొద్దం, నవంబర్ 14 ప్రభాతవార్త

శాఖాగ్రంథాలయం రొద్దంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించబడినాయి. జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కి, కార్యదర్శికి వ్యాప్తంగా జరుగుతున్న 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రొద్దం మంగళవారం 56వ జయంతి గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హెడ్మాస్టర్ లక్ష్మారెడ్డి, బీచ్ కాన్వెంట్ హెడ్మాస్టర్ తిమ్మారెడ ఇడ, ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయురాలు పద్మ గ్రంథాలయ అధికారి హెచ్.నాగరాజు పాల్గొన్నారు. మొదటగా బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి పూలమాలవేసి స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని శాఖ గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

## ఏడేళ్లుగా గ్రంథలయ అధికారి లేక ఇబ్బందులు

అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఉన్న గ్రంథ్యాలయానికి ఏడేళ్లుగా గ్రంథాలయ అధికారి లేకపోవడంతో అక్కడ ఇబ్బందులు తప్పడం లేదు. గ్రంథాలయ నిర్వహణ కష్టంగా మారింది. పాఠకులకు ఏ పుస్తకాలు అవసరమో, పోటీ పరీక్షలకు సన్నద్దం అయ్యే విద్యార్థులకు పుస్తకాలు, ఆధ్యాత్మికమైన పుస్తకాలు ఇలాంటివి తెప్పించుకోవడానికి కూడా లైబ్రేరియన్ లేక పోవడంతో ఇబ్బంది కరంగా ఉంది. ఎక్కడో అనంతపురంలో ఉన్న గ్రంథాలయ అధికారిని ఇన్‌చార్జ్‌గా వేస్తే వారు వచ్చే సమయంలో ఇక్కడ పరిశీలించే సమయంలో అవసరమైన పుస్తకాలు తెచ్చే దెప్పుడని పాఠకులు ప్రశ్నిస్తున్నారను. గ్రంథాలయాన్ని పట్టించుకునే వారే లేరు. ఏళ్ల తరబడి పోస్టులు ఖాళీగా ఉండటంతో గ్రంథాలయ అతీగతిని పట్టించుకునే వారు లేరు. ఆ గ్రంథాలయానికి రోజూ ఐదు మంది వస్తే గొప్ప. పాఠకులకు అన్ని సైకర్యాలతో అవసరమైన పుఏస్తకాలు ఉంటే గ్రంథాలయానికి వెళ్లడానికి ఆసక్తి చూపుతారు, గ్రంథాలయాన్ని తెరవడానికి కూడా సిబ్బంది లేరు. కావున సంబంధిత గ్రంథాలయ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఖాళ్ళీగా ఉన్న లైబ్రేరియన్ పోస్టును భర్తీ చేయాలని పాఠకులు కోరుతున్నారు.

## మైనర్‌బాలిక కేసులో ముద్దాయి అరెస్ట్

పుట్టపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త

మైనర్‌బాలిక లక్షితాబాయి కిడ్నాప్ కేసులో ముద్దాయి అయిన మ్రరిమేకల సాయికుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ సిఐ కొండారెడ్డి తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన వివరాలను వెల్లడిస్తూ ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నల్లమాడ మండలం, పాతబత్తలపల్లి గ్రామానికి చెందిన రవీంద్ర కుమారుడు మ్రరిమేకల సాయికుమార్‌ను మంగళవారం ఉదయం 7 గంటలకు అరెస్ట్ చేసి పెనుకొండలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచడంజరిగిందన్నారు. ఈ కేసును త్వరగా ఛేదించి నిందితుడిని కోర్టులోహాజరుపరచడం పట్ల డిఎస్‌పి వాసుదేవన్, సిఐ కొండారెడ్డి, ఎస్‌ఐ వీరేష్, పోలీస్ సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీ, సిబ్బంది

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాషా, ఫిజికల్ డైరెక్టర్లు అషరాఫ్, రాజేష్ మంగళవారం తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. పాఠశాలలో 7వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న ఎ.మహమ్మద్ ఆసీఫ్ బాటప్లలో జరిగిన అండర్-14 సైక్లింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న ఎస్.నవకిరణ్ పశ్చిమ గోదావరిలో జరిగిన బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. 10వ తరగతి చదువుతున్న పి.మౌనిక విజయవాడలో జరిగిన టేబుల్ టెన్నిస్ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. 8వ తరగతి చదువుతున్న కె.రాజు సెపక్‌తక్రాలో జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించి ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న ఎస్.మురళి జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. 7వ తరగతి చదువుతున్న పి.అశోక్ ఖోఖో జిల్లాస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. కె.రాజు అనే విద్యార్థికి ప్రయాణ ఖర్చులు 3వేల రూపాయలను తొగటవీర కళ్యాణ మండపం ఉపాధ్యాయ సంఘం అందించగా, ఎస్.మురళి అనే విద్యార్థికు దేవాంగ సంక్షేమ సంఘం ప్రయాణ ఖర్చులు 2.500 రూపాయలు అందించిందని వారు వివరించారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


బ్రౌచర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిమర్రి, నవంబర్ 14 ప్రభాతవార్త

తాడిమర్రి మండల శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి గ్రంథ్యాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి శీనానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్‌ఎం అరుణ, తోటి ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14వ తేది బాలల దినోత్సవాన్ని నిర్వహించామని, 15వ తేది పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించడం, 17న కవి సమ్మేళనం, సెమినార్లు, 18వ తేదిన చిత్రలేఖనం, వ్యాసరచనపోటీలు, క్విజ్‌పోటీలు జరుగుతాయన్నారు. 19న దిశ చట్టంపై అవగాహన, 20న బహుమతులు ప్రధానం ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. జవహర్‌లాల్ నెహ్రూపుట్టిన రోజు సందర్భంగా గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాఠకులు పాల్గొన్నారు.

## అన్నసంతర్పణ సేవలో శ్రమజీవులు


పూజా కార్యక్రమంలో పాల్గొన్న బండి కిష్టప్ప,

రాయదుర్గం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

శ్రమజీవులు తమ కష్టార్జితంతో పలువురికి అన్న సంతర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప కొనియాడారు. పట్టణంలోని పైగేంరి హమాలి యూనియన్ సభ్యులు దీపావళి పర్వదినంను పురష్కరించుకొని పాత బస్టాండ్‌లలో హమాలి యూనియన్ కార్యాలయంలో సోమవారం రాత్రి లక్ష్మీపూజ, మంగళవారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. హమాలి యూనియన్ కమిటి సభ్యులు వెంకటేశులు, నాగరాజు, ఓబుళేషు, గవిసిద్ద, రుద్ర, ఎర్రిస్వామి, మల్లికార్జున, పాండుల ఆహ్వానం మేరకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులతో పాల్గొని పూజలు జరిపించి, పలువురికి భోజనాలు వడ్డించి హమాలీల సేవను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి అధ్యక్షుల వెంట ఆ సేవా సమితిప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు సిద్దలింగప్ప, రాముడు, హనుమంత, లక్ష్మీనారాయణ, హమాలీ యూనియన్ సంఘం అధ్యక్షులు గొల్ల నాగరాజు, మిత్రులు విశాంత్రి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరువ్యాపారి గాజుల బీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

## వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపిపి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త,

మండలంలోని బొమ్మగానిపల్లిలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ అదినారాయణరెడ్డి అధ్యక్షతన సంక్షమ ఫలాల చార్ట్‌ను ప్రారంభించిన అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదన్న ఉద్దేశంతో ప్రజల ఇంటివద్దకే సంక్షేమఫలాలు అందించాలన్న ప్రభుత్వం వాలెంటీర్లను నియమించి వారిద్వారా ప్రజలకు సేవలు అందించిందని అన్నారు.అంధ్రాకు జగన్ ఎందుకు సీయం కావాలి అంటే ప్రజల ఇబ్బందులు కలుగకుండా వందశాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్ రాబోఏ తరాలకు వారదిగా నిలిచి ప్రజలకు మరింతసేవలు అందించాలంటే మళ్ళీ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బసవరాజు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కార్తీక మాస విశేష పూజలు

అమరాపురం,నవంబర్ 14,ప్రభాతవార్త

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హింజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు కార్తీకమాసం మరియు మార్గశిర మాసం 26వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా విశేష పూజలు మండళవారం ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,దేవాదాయ శాఖ ఈఓ నాగేంద్ర ప్రసాద్ రావులు తెలిపారు.ఈ వేడుకలు నేటి నుండి డిసెంబర్ 26వ తేది వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా టింబక్టు వార్షికోత్సవ వేడుకలు


వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు



చెన్నేకొత్తపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

బాలల దినోత్సవం సందర్భంగా టిబక్టు కలెక్టివ్ 34వ వార్షికోత్సవ వేడుకలు చెన్నేకొత్తపల్లి స్థానిక కార్యాలయంలో మంగళవారం విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత నృత్య ప్రదర్శనలు వివిధ రకాల ఆటలు, పాటలు, ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు, మేరీ వట్టమ్, బబ్లు గంగోలి మాట్లాడుతూ.. తిమ్మెట్టు కలెక్టివ్ సంస్థ 1990 సంవత్సరంలో ప్రారంభించి ఇప్పటి వరకు చెన్నేకొత్తపల్లి, ర ఒద్దం, రామగిరి, పెనుకొండ, మండలాల్లో పాటు 12 మండలాల్లో విస్తరించిందని, ఈ సంస్థ పర్యటక కేంద్రాలు, సేంద్రీయ వ్యవసాయం, మహిళ సాధికారిక వ్యవ సాయ కూలీలు, బాలల హక్కులు, వికలాంగుల సాధికారత కోసం పని చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా సంస్థలో ఇప్పటి వరకు సాధజించిన విజయాలను గుర్తు చేసుకుంటూ రాబోవు కాలంలో ఈ ప్రాంత ప్రజలకు మరింత సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ సిబ్బంది సహకార సంఘాల ప్రతినిధులు, మేనేజర్లు, కోఆర్డినేటర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త


నెహ్రూ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

బాలల దినోత్సవం సందర్భంగా చెన్నేకొత్తపల్లి, రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు మానవతా విలువలు, తల్లిదండ్రుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల సమాజం పట్ల ప్రవర్తించే తీరు మంచిగా ఉండాలని వారు తెలియజేశారు. ప్రతి విద్యార్థికి క్రమ శిక్షణతో కూడిన విద్య, సంస్కృతి ఎంతో అవసరమని తెలిపారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయలను, ఆచార వ్యవహారాలను, పరిరక్షించుటలో అందరిదీ బాధ్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుని మృతికి నివాళులు

అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త

ఎఐటియుసి సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప (48)లో బిపితో నిన్న రాత్రి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. అతను అగళి మండల గ్రీన్ అంబాసిడర్ సంఘానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నఫలంగా గుండె నొప్పి రావడంతో కర్ణాటక రాష్ట్రం మధుగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. నాగప్పను గాంధీ అని, కెసిఆర్ అని పిలుస్తుండే వారు. ఆ పేరుతో పిలిస్తే అతను సంతోషంగా పలకరించేవారు. గ్రీన్ అంబాసిడర్లకు అధ్యక్షులుగా ఉండి వారి సమస్యలపై పోరాటంతోపాటు ఉదయాన్నే, తోటి గ్రీన్ అంబాసిడర్లతో వీధులు శుభ్రం చేసేవారు. 18నెలలుగా జీతాలు అందకపోవడంతో జీవనం గడవడం కష్టమని, ఆ పనికి స్వస్తి చెబుతున్నామని ప్రభాతవార్తతో చెప్పారు. గ్రీన్ అంబాసిడర్ల జీతాల కోసం ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులుగా, జీతాల విడుదల కోసం నిరసనలు, ధర్నాలు నిర్వహించారు కానీ వారికి జీతాలు మాత్రం విడుదల కాలేదు. కాగప్ప మృతికి జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజన్న, ఏటిఎం కరియన్న, బసవరాజు, కరియన్న, ఎంపిటిసి రంగమ్మ, చిగనాగప్ప, నాగరాజు, తదితరులు నివాళులు అర్పించారు. నాగప్ప లేని లోటు తీరనిదని, గ్రీన్ అంబాసిడర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రామనపల్లి పాండు, నరసింహామూర్తి, హర్షవర్దన్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉనా న్నరు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి సిపిఐ


మండల తహాశీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త

కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకొని పంటనష్ట పరిహారం ఎకరాకు 50,000ల రూపాయలు చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి మ్రరిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం బుక్కరాయసముద్రం మండల తహాశీల్దార్ రమాదేవి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి,శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి,మండల కార్యదర్శి మ్రరిస్వామి ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ మండలంలో తీవ్రమైన కరువు పరిస్థితులతో రైతులు తీవ్రంగ నష్టపోయారు,ఖరీఫ్ సాగుకోసం లక్షలాది రుపాయలు పంటలకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం సాగుచేశారు.వర్షాలు కురవక పోవడంతో పంటలు పూర్తిగ దెబ్బతిన్నాయి,పెట్టిన పెట్టుబడులు కూడ రావడంలేదు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినా మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టలేదు.ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కార్యదర్శి మ్రరిస్వామి,సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,రైతుసంఘం నాయకులు రామక్రిష్ణ, నాగేంద్ర,మునీర్,సుభాన్,గోవిందు,చాందు,వినోదు తదితిరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

బుక్కరాయసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంబించడం జరిగిందని గ్రంథాలయశాఖ అధికారి విజయభాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ వారోత్సవాలు 14 నుండి 20 తేది వరకు నిర్వహించడం జరిగినది.ఈ ప్రారంభోత్సవానికి ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు విద్యార్థులు,చదవరులు పాల్గొని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన భారతదేశానికి చేసిన సేవలుగురించి కొనియాడారు.నేడు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## జనసేన పార్టీ సంప్రదింపుల సమన్వయకర్తగా ఎం.గౌతమ్

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త

జనసేన-తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గస్థాయి సమావేశాల నిర్వహణ, సంప్రదింపుల సమన్వయకర్తగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.గౌతమ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా ఎం.గౌతమ్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఖరారు చేసిన అజెండా ప్రకారం క్షేత్ర స్థాయిలో చేపట్టే కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లడంపై ఇరుపక్షాల నేతలు నియోజకవర్గ సమావేశాలలో శ్రేణులకు దిశానిర్ధేశం చేస్తారన్నారు.

## బాలల సదనముకు టివి, ఫ్రిడ్జ్ వితరణ


దీపికకు పుష్పగుచ్చం అందచేస్తున్న చిన్నారులు

హిందూపురం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని డిబి కాలనీలో వున్న స్త్రీ శిశు సంక్షేమశాఖ బాలల సదనముకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టివి, ఫ్రిడ్జ్, మంచాలు, దుస్తులు హిందూపురం వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు చేతుల మీదుగా అందచేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ తరుపున పిల్లలకు పరికరాలు అందచేసినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## వేణు, బాబురెడ్డిలను కలిసిన ఆటోనగర్ కమిటీ


నాయకులను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

హిందూపురం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి, వైసిపి నాయకుడు బాబురెడ్డిలను మంగళవారం ఆటోనగర్ నూతన కమిటీ సభ్యులు పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అదేవిధంగా నూతనంగా కమిటీకి వైసిపి నాయకులు వేణురెడ్డి, బాబురెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటోనగర్ అభివృద్ధికి సహకరించాలని కమిటీ సభ్యులు కోరగా వైసిపి నాయకులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ నూతన అధ్యక్షులు అంజాద్‌ఖాన్, వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, వైసిపి పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుకు పలువురు విరాళం


విరాళం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని మేలాపురం ధనరోడ్డులో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో నిర్మిస్తున్న 27 అడుగుల ఏకశిల స్వామివారి రాత్రి విగ్రహప్రతిష్ఠాపనకు మంగళవారం పలువురు దాతలు విరాళాన్ని అందచేశారు. ఇందులో ముద్దిరెడ్డిపల్లికి చెందిన మంచాల రామకృష్ణ, కుమారులు లక్ష 116 రూపాయలను అందచేశారు. హనుమంతు 50,116 రూపాయలు, రుకులపల్లి శివారెడ్డి 50,116 రూపాయలు, కేతా గోపాల్ 20,116 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు


నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 14,ప్రభాతవార్త

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి భారతరత్న పండిట్ జవహర్లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ జయంతి కార్యాక్రమానికి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ పాల్గొని నివాళులర్పిస్తూ,భారతదేశానికి స్వాతంత్రం కోసం ఉద్యమాల్లో పాల్గొని బ్రిటిష్ వారితో పోరాడిన మహనియుడు అంతే కాకుండా భారతదేశానికి మొట్టమొదటి ప్రధాన మంత్రి దేశం నిర్మాణం కోసం అనేక పరిశ్రమలు నీటి ప్రజెక్టులు.వైద్య,విద్యారంగాలలో ఎంతో అభివృద్ది చేసిన గోప్ప వ్యక్తి అన్నారు.రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని రావడానికి కృషి చేస్తామని పత్రిక మూలంగా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎండి ఇమామ్ అబ్బాస్,ఓబిసి చైర్మన్ రామ్ చరణ్ యాదవ్,మైనార్టి నగర అధ్యక్షులు శర్మాస్ వలీ,మసాలా రవి,ఎం.మురళి తదితర నాయకులు,కార్యకర్తలు పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండల విద్యాధికారి-2 రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 రమాదేవి మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులోవున్న అపార పుస్తక సంపదను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఎక్కడా అందుబాటులోలేని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం పద్మిని మాట్లాడుతూ గ్రాంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యతన్నారు. గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్.ఆర్.రంగనాథన్, కల్లూరు సుబ్బారావు, అయ్యంకి వెంకటరమణయ్య తదితరుల కృషివల్లే ఈరోజు ఇన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డాయన్నారు. గ్రంథాలయ అధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతోపాటు అన్ని రకాల పుస్తకాలను చదవాలని, ఏ ఒక్క పుస్తకం తక్కువ కాదని పుస్తకం చదవడం ద్వారా ఎంతో జ్ఞానాన్ని పొందవచ్చున్నారు. 20వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని పిల్లలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు



కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కుందుర్పి, నవంబర్ 14 ప్రభాతవార్త**

కుందుర్పి మండల కేంద్రంలో స్థానిక ఫాదర్ ఫెర్రర్ కళ్యాణ మండపంలో ఆర్‌డిటి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ఆర్‌డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కంబదూరు ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ, మండల అభివృద్ధి అధికారి లక్ష్మీనరసింహా, మ ండల విద్యాధికారి తిప్పేస్వామి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎర్రిస్వామి, కుందుర్పి గ్రామ సర్పంచు మరుతేస్వరి రామమూర్తి, జెడ్పిటిసి రాధస్వామిలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్ర రూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలల లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ, సిడిపిఓ వనజ అక్కమ్మ, కుందుర్పి గ్రామ సర్పంచు మరుతేశ్వరి రామమూర్తి, జడ్పిటిసి రాధస్వామి, మండల అధికారి లక్ష్మి నరసింహా, మండల విద్యాధికారి తిప్పేస్వామి, ఎస్ఐ ఎర్రిస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ, సుశీల, మహిళ పోలీసులు, ఆర్డిటి సిఓ మారెన్న, రామాంజి, నాగమణి, నారాయణమ్మ, సామాజిక కార్యకర్త, న్యాయ విద్యార్థి ప్రవీణ్‌కుమార్, పాఠశాల, కళాశాల కెజిబివి ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**బెలుగుప్ప, నవంబర్ 14 ప్రభాతవార్త**



నెహ్రూకి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 56 వారోత్సవాల 14 నుంచి 26వ తేది వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ. ఈ రజు మన భారతదేశపు మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ గురించి పిల్లలకు తెలియజేస్తూ బాలల దినో త్సవం కూడా అంటారు. నెహ్రూ చిత్రపటానికి పిల్లలు, గ్రంథాలయ అధికారి నివాళులు అర్పించారు. ప్రతి రోజు విద్యార్థిని విద్యార్థులకు ఆరోజు వరకు వకృత్వపు పోటీలు, వ్యాసరచన పోటీలు, కథలు వంటి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పిల్లలతో బాలల దినోత్సవం జరుపుకున్న పోలీసులు



జోగుల పిల్లలతో పోలీసుల దృశ్యం

**కంబదూరు,నవంబర్ 14,ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజనులుగా పిలువబడే జోగుల కాలనీకి సంబంధించి పిల్లలతో పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ జాఫర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో కాసేపు ముచ్చటించి మిఠాయిలు పంపిణీ చేశారు. బాల్యం నుంచే ప్రతి ఒక్కరూ కూడా విద్యాను అభ్యసించడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాషా, హోమ్ గార్డ్ క్రిష్ణమూర్తి, గ్రామస్తులు విజయ్ కుమార్, జోగి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో బాలల దినోత్సవం

**కంబదూరు,నవంబర్ 14,ప్రభాతవార్త**



బాలల దినోత్సవం దృశ్యం

మండలం పరిధిలోని నూతిమడుగు శ్రీ చైతన్య ఈ టెక్నో ప్రైవేట్ పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రిన్సిపల్ గోవర్ధన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూకు చిన్న పిల్లలు మీద ఉన్న ప్రేమ అను రాగాలు తమ మనస్సు యెక్క స్వచ్ఛతను తెలియజేస్తాయని పేర్కొన్నారు. అనంతరం పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## నియోజకవర్గం జనసేన, టిడిపి సమన్వయబాధ్యులుగా వాసగిరి మణికంఠ

**గుంతకల్లు టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**




గుంతకల్లు నియోజకవర్గం జనసేన, టిడిపి సమన్వయబాధ్యులుగా పట్టణానికి చెందిన వాసగిరి మణికంఠ ఎంపికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సమన్వయబాధ్యులుగా క్రియాశీలక బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెండు పార్టీలను సమన్వయం చేస్తూ పార్టీల బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ మృతి



వీరేష్ ఫైల్‌ఫోటో

**రాయదుర్గం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:**

స్థానిక మున్సిపాలిటిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి.వీరేష్‌బాబు మంగళవారం మృతి చెందారు. అనారోగ్య సమస్యల కారణంగా బెంగళూరులో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. వీరేష్ మృతిపై మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**బెలుగుప్ప, నవంబర్ 14 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలోని బెలుగుప్ప సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ మారెన్న ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినో త్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హరికృష్ణ, ఉత్తమ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయుడు ఎస్.నాగరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వపు పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గనుల ఏర్పాటు కోసం ప్రజాబిప్రాయ సేకరణ

**రాయదుర్గం, నవంబర్ 14 ప్రభాతవార్త:**



అభిప్రాయ సేవకరణలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ గనుల ఏర్పాటు కోసం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నోటిఫికేషన్ నెంబర్ ఎస్.ఓ.1533 తేదీ 14.09.2006 ప్రకారం భారత ప్రభుత్వం పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ జారీ చేసిన తదుపరి సవరణలు మేరకు బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంవద్ద రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ గనులను 1.0హెక్టార్ల మరియు 6.080 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసేందుకు కోసం ప్రజాభిప్రాయ సేకరణను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. నేమకల్లు గ్రామం పరిధిలో ఉన్న గనులు, క్రషర్ యూనిట్ల వారఉ కమిటి ఏర్పాటు చేసుకుని సిఎస్ఆర్ కార్యకలాపాలఉ ద్వారా నేమకల్లు గ్రామం అభివృద్ధి కోసం ఖర్చు చేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసిబి ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పివి. కిషోర్‌రెడ్డి, ఏపిపిసిబి ఏఈఈ కృష్ణారెడ్డి, తహసీల్దార్, పోలీసుశాఖ, ప్రజా ప్రతినిధులు, మైనింగ్ యూనిట్ నుండి ప్రతినిధులు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాలి

**రాయదుర్గం, నవంబర్ 14 ప్రభాతవార్త**



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

రాయదుర్గం బైపాస్ రోడ్డు కోసం భూసేకరణ త్వరితగతిన చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణ పరిధిలో ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు నుంచి అనంతపురం రోడ్డులో ఉన్న 74ఉడేగోళం వరకు ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి బైపాస్ రోడ్డు పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, ఆర్అండ్‌బి డిఈ రవిశంకర్‌రెడ్డి, తహసీల్దార్ ఓబులేషు, డిప్యూటి తహసీల్దార్ సూర్యప్రతాప్ తదదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరణ



సంక్షేమ పథకాల, బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

**శెట్టూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**

ములకలేడు పంచాయితీలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే క ఆర్యక్రమం, పార్టీలకు అతీతంగా సచివాలయంలో సంక్షేమ పథకాలు డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు సర్పంచు లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి గడప గడపకు వెళ్లి మన పార్టీ జగనన్న అందించిన సంక్షేమ పథకాలు వివరించి రాబోవు 2024 ఎలక్షన్స్‌లో మరొసారి మన జగనన్నను ముఖ్యమంత్రిగా, ఉషాశ్రీచరణ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకొందాం అని తెలియజేశారు. ప్రజలు పార్టీ జెండాలతో జై జగన్ అని పెద్ద ఎత్తున తెలియజేశ్వారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ పెరుగు తిమ్మరాజు, ఏఓ ఓబులేసు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహ సారథులు, వాలంటీర్స్ సచివాలయం సిబ్బంది కన్వీనర్లు ప్రజలు, లబ్ధిదారులు, అందరూ పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఎమ్మార్పిఎస్ నేతలు

**శెట్టూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**



ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ కమిటీ ఆధ్వర్యంలో శెట్టూరు కుందుర్పి మండలాలకు కొత్తగా వచ్చినటువంటి శెట్టూరు ఎస్పై రాంభూపాల్‌ని కుందుర్పి ఎస్ఐ ఎర్రిస్వామిని కుందుర్పి శెట్టూరు మండల కమిటీ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కో కనీ ్వనర్ సాకే గురుమూర్తి మాదిగ కళ్యాణదుర్గం తాలూకా నాయకులు అనపల్లి రామన్న యాటకల రామమూర్తి కనుకూరు శివ, పిల్లల పల్లి అనిల్‌కుమార్, కృష్ణాపురం బాబు కృష్ణాపురం మారుతి, బి.కొత్తూరు విజయ్‌కుమార్, శెట్టూరు నారాయణ, శెట్టూరు మండల గౌరవాధ్యక్షులు అనపల్లి మారెప్ప, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, అనంపల్లి పాలాక్షి, కుందుర్పి మండల ఎ మ్మార్పిఎస్ నాయకులు బి.కొత్తూరు చెలిమప ్ప, బసాపురం దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభం



గ్రంథాలయ వారోత్సవాల దృశ్యం

**బ్రహ్మసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త,**

మండల కేంద్రంలో గ్రంథాలయంలో మంగళవారం లైబ్రేరియన్ ఎర్రిస్వామి అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయంలో విధ్యార్థులు నేర్చుకోవాల్సి చదువుపై మన సంప్రదాయాలు దేశ చరిత్రలు మరెల్లో పుస్తక ఫఠనం ద్వారా మనకు తెలియని ఎన్నో మంచివిషయాలు తెలుసుకోవచ్చని విధ్యారు ్థలకు వివరించారు. అనంతరం చిల్డ్రన్స్‌డే సందర్భంగా పిల్లలకు స్వీట్ పంపిణీచేశారు. అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రఫటానికి పూలమాల వేసి అయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

## బీసీల ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి

**అమరాపురం,నవంబర్ 14,ప్రభాతవార్త**

టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదిన బుధవారం సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి బీసీల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. కావున మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఐదు మండలాలు మరియు మడకశిర మున్సిపాలిటీకి సనంబంధించిన తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

## సంక్షేమానికే జగనన్న ప్రాధాన్యత




చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సంక్షేమానికి పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ పాటు పడుతున్నారని మున్సిపల్‌ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. మంగళ వారం గుత్తిఆర్ఎస్‌లో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని బేతాపల్లి గ్రామంలో సర్పంచు చిన్నఆంజనేయులు, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వవరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ వరలక్ష్మి, ఇఒఆర్‌డి రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ ఖాజాఖాన్, కౌన్సిలర్లు, వైకాపా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా మాలదారణ



భక్తులు మాలదారణ చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలో మంగళవారం కార్తీకమాసం పురస్కరించుకుని చెరువుకట్ట బాలాంజినేయస్వామి, గుత్తి ఆర్ఎస్‌లోని నవరూప అభయాంజనేయస్వామి ఆలయంలో మాలదారణ కార్యక్రమం జరిగింది. పదుల సంఖ్యలో భక్తులు మాలదారణ చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. కాగా డిసెంబర్ 23న ఇరుముడి, 24న హనుమద్వ్రతం నిర్వహిస్తామని దేవస్థానం కమిటీ తెలిపింది.

## ఘనంగా మాజీ ప్రధాని నెహ్రూ జయంతి

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**



నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలో మంగళవారం మాజీ ప్రధాని నెహ్రూ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పెన్షనర్ల కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధిలో ఆయన చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి కుళ్లాయిబాబు, స్వామిదాస్, మద్దిలేటి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



వేషదారణలో బాలబాలికలు

**గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయిచైతన్య కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయ అవశ్యకత, పుస్తక పఠనం, తదితర అంశాలపై వివరించారు. అనంతరం చిన్నారుల వేషదారణ పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ కార ్యక్రమంలో గ్రంథాలయ అధికారులు రామాంజినేయులు, వేణుగోపాల్‌నాయుడు, కరస్పాండెంట్ షెక్షావలి, హెచ్ఎం షబ్బీరాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## బాలలు సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

**గుంతకల్లు టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**



బాలలకు బహుమతులు అందచేస్తున్న ఎంవిఐ రాజాబాబు

బాలలు సామాజిక స్పృహ అలవర్చుకోవాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజాబాబు, టూటౌన్ సిఐ గణేష్ అన్నారు. మంగళ వారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లికబేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలు ఉన్నత చదువులు చదుకుని సమాజంలో భాగస్వాములు కావాలన్నారు. వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. జన విజ్ఞా న వేదిక నాయకులు లక్ష్మీప్రసాద్‌యాదవ్ చేసిన ఇంద్రజాల ప్రదర్శన బాల లను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు గంగరాజు, రాష్ట్ర కార్యదరి ్శ డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, మల్లికార్జున, శంకరయ్య, ఇమ్మానుయల్ పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**గుంతకల్లు టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**



తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. రైతు సంఘం నియో జకవర్గం కార్యదర్శి రామాంజినేయులు యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబీ సీజన్‌లో లక్షల హెక్టార్లలో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకపోయారన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేస్తూ ఉపాధి హామి పనులు కల్పించాలన్నారు. అనంతరం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, మండల కార్యదర్శి రాముడాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు సూర్యనారాయణ, కసాపురం నాగరాజు, గోవిందు, జిలకర భాస్కర్, దండు గోవిందు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక, పోటీ పరీక్షల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు

-ఉరవకొండ కోర్టు న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి, అనంతపురం నగర ఉప మేయర్ కొగటం విజయభాస్కర్



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతోపాటు శారీరక, మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే క్రీడలు, వివిధ పోటీ పరీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తద్వారా భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చని ఆ దిశగా వారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి, అనంతపురం నగర ఉప మేయర్ కొగటం విజయభాస్కర్ అన్నారు. నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 29వ తేదీ నుండి నవంబర్ 12 వరకు నిర్వహించిన ఉరగాద్రి బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం మంగళ వారం పట్టణంలోని షిరిడిసాయిబాబా కళ్యాణ మండపంలో ఫౌండేషన్ వ్యవ స్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ప్రతినిధుల సహకారంతో వివిధ అంశాల్లో గెలుపొందిన 250 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. వక్తలు మాట్లాడుతూ నిస్వార్థ సంస్థ విద్యాభివృద్ధికి, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభా పాఠవాలను వెలికి తీయడానికి నిత్యం ఎన్నోరకాల కార్యక్రమాలను చేపట్టడంతోపాటు యోగా వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ ఇస్తుండటం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు ఎంఈఓ సి.ఎర్రిస్వామి, గీతా ప్రచార సమితి కన్వీనర్ దివాకర్, ఆయూర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, షిరిడిసాయి సేవా సమితి అధ్యక్షులు ప్రతాప్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి సురేంద్ర, జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం వీరన్న, ఫౌండేషన్ సభ్యులు మంజు, శ్రీదేవి, ఇందుమతి, భాగ్య, మహేశ్వరి, చాందిని, చంద్రశేఖర్, శ్రీనివాసులు, వేణుగోపాల్, నూర్, చిరంజీవి, రామకృష్ణ, బాష పాల్గొన్నారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

-బ్రోచర్లు విడుదలచేసి ఇంటింటికీ వెళ్లి వివరించిన వైసీపీ ప్రజాప్రతినిధులు



సంక్షేమ కార్యక్రమాల ద్వారా జరిగిన లబ్దిను వివరించే బోర్డును అవిష్కరిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ సచివాలయం-1లో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.యం.ఎస్.మీరాన్‌బాషా, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, పెన్నహోబిళం దేవస్థాన ం కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు తదితరులు హాజరయ్యారు. సచివాలయం-1లో ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సచివాలయం పరిధిలో గడిచిన 4 సంవత్సరాల్లో డీబీటీ, నాన్ డీబీటీ కింద 11,204 మంది లబ్దిదారులకు 46.76 కోట్ల మేర చేకూరిన లబ్దిను వివరించే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పని అడిగినవారందరికీ పని కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ విజయలక్ష్మి. చిత్రంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త**

వలసల నివారణకుగాను పని అడిగినవారందరికీ పనులు కల్పించాలని ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ఉరవకొండ క్లస్టర్ ఏపీడీ విజయలక్ష్మి సూచించారు. పట్టణంలోని ఉపాధిహామీ కార్యాలయంలో ఎంపీడీఓ అమృత్‌రాజ్‌తో కలిసి ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించిన మండలాల్లో కూలీలకు అదనంగా 50 రోజులు పని కల్పించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే 100 రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న కూలీలకు మరో 50 రోజుల పని కల్పించాలన్నారు. అదే క్రమంలో పనుల్లో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా పనులు పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విమల, ఈసీ వంద్రప్ప, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

-కేక్ కట్‌చేసి బహుమతులు పంచిన ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి



అనాథ పిల్లలకు బహుమతులు అందిస్తున్న ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని రాజమ్మ ప్రేమ్ బంధన్ అనాథ పిల్లల ఆశ్రమంలో సోమవారం రాత్రి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ అనాథ పిల్లల దినోత్సవం, బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఆశ్రమానికి వెళ్లిన వైద్యులు సి.ఎర్రిస్వామిరెడ్డి చిన్న పిల్లలతో కలిసి కేట్ చేసి పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి వారికి బహుమతులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పిల్లలనుద్దేశించి సి.ఎర్రిస్వామిరెడ్డి మాట్లాడుతూ కష్టనష్టాలు ఎన్ని ఎదురైనా క్రమశిక్షణను అలవర్చుకొని పట్టుదలతో బాగా చదువుకొని జీవితంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఫాస్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

05ATP14_05ATP14.qxd 15-11-2023 AM 12:58 Page 1



## శాఖా గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని స్థానిక గంధ్రాలయంలో గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జవర్‌హర్‌లాల్ నెహ్రూకు చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమ కారణంగా నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తోందని పాఠకులకు తెలియచేశారు. అదే విధంగా 56వ జాతీయ గంధ్రాలయ వారోత్సవాల సందర్భంగా ఎంపిక చేయబడిన పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారోత్సావాల ముగింపు 20వ తేదీన బహుమతుల ప్రధానం చేస్తామని రాజబాబు పేర్కొన్నారు. అనంతరం గ్రంథాల వారోత్సవాల కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పాఠకులు

## డబురువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం

ఓబుళదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని డబురువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు చంద్ర మౌళి, కమ్మల నాగరాజుల ఆధ్వర్యంలో మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూకు చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమ కారణంగా ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియచేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు.



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

## రాష్ట్రపతి భవన్‌లో జరిగిన చిల్డ్రన్స్‌డే వేడుకల్లో శ్రీ విజ్ఞాన్ విద్యార్థులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త : న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో సత్య సాయి జిల్లా ఓబుళదేవరచెరువు నుంచి శ్రీ విజ్ఞాన్ సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రపతి భవన్‌లోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో దేశాధ్యక్షురాలు ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సంద ర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... పిల్లలే దేశ భవిష్యత్తు అని మనం తరచు గా చెబుతుంటాం ఈ భవిష్యత్తును కాపాడుకోవడం వారి సరైన ఎదుగుదలని నార్ధరించడం మనందరి కర్తవ్యం అన్నారు. నేటి చిన్నారులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఎంతో సమాచారం, విజ్ఞానం అందుబాటులో ఉన్నా యని ముర్మ పేర్కొనా న్రు. భారతదేశానికి చెందిన పిల్లలు దేశ విదేశాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని మన పిల్లల ప్రతిభకు సరైన దిశానిర్దేశం చేయాల్సిన భాద్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు. అంకిత భావంతో కష్టపడి తమ లక్ష్యం వైపు పయనిస్తూ ఉంటే వారు ఖచ్చితంగా తమ లక్ష్యాన్ని చేరుకోగలరని రాష్ట్రపతి పిల్లలకు సూచించారు. పుస్తకాలు మంచి స్నేహితులన్నారు. మంచి పుస్తకాలు వ్యక్తిత్వంలో సానుకూల మార్పులను తెస్తాయన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను చదవాలని ఆమె పిల్లలకు సూచించారు. పిల్లల్లో స్ఫూర్తితో పాటు సవాళ్లను ఎదుర్కోవడంలో పుస్తక పఠనం వారికి సహాయపడుతుందని చెప్పారు. అనంతరం రాష్ట్రపతి విద్యార్థులకు జ్ఞాపికలను అందచేశారు. ఈ వేడుకల్లో కరస్పాడెంట్ కట్టుబడి మస్తాన్, ఉపాధ్యాయులు షమీ, ఫరియాజ్‌బేగం విద్యార్థులు రొద్దం సాహితీప్రియ, షోయబ్, నవీద్, దివ్య తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపికలను ప్రదర్శిస్తున్న శ్రీ విజ్ఞాన్ విద్యార్థులు

## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త : మండల కేంద్రానికి సమీపంలోని సివిల్ సప్లయ్ గోదాము వద్ద మంగళవారం ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాండ్లపెంట మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన నాగేంద్ర అనే యువకునికి తీవ్ర గాయాలయినట్లు స్థానికులు తెలియచేశారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.... నాగేంద్ర మేనల్లుడు ఓడీసి మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతు న్నాడన్నారు. దీపావళి పండుగ సెలవుల అనంతరం తన మేనల్లుడిని పాఠశాలలో వదిలి గాండ్లపెంటకు వెళుతుండగా ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని నాగేంద్ర ఢీ కొట్టాడన్నారు. ఈ ఘటనలో నాగేంద్ర అక్కడికక్కడే పడిపోయా డన్నారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన 108 వాహనా నికి సమాచారం అందించామన్నారు. 108 పైలెట్ సంపత్, ఈఎమ్‌టి షాకీర్‌లు ప్రథమ చికిత్సలు చేసి కదిరి అసుపత్రికి తీసుకువెళ్లినట్లు వారు తెలియ చేశారు.



గాయపడ్డ నాగేంద్ర

## శాంతిభద్రతల సమస్యలపై సమాచారం ఇవ్వండి - ఎస్సై మల్లికార్జునరెడ్డి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త : గ్రామాలల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి సమస్యలను సృష్టించే వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మల్లికార్జునరెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని తంగేడు కుంటలో మంగళవారం గ్రామస్తులకు శాంతిభద్ర తలపై ఎస్సై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం సేవించి అనవసరంగా గొడవలకు వెళుతున్నారన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్య వచ్చినా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. గ్యాంబ్లింగ్, నాటుసారా తయారీ, కర్నాటక మద్యం అమ్మకం చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దొంగతనాలు చేసే చెడ్డి గ్యాంగ్, ఇతర అనుమానితుల పట్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్సై రమణారెడ్డి, హోంగార్డు బాబ్జాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై

## వృద్ధాశ్రమంలో అన్నదానం

అమడగూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రవాన్ని ఏర్పాటు చేశారు. ఒడిసి ఎస్ఐ బత్తుల మల్లికార్జునరెడ్డి, బత్తుల సుమ దంపతుల కుమారుడు బత్తుల రుత్వికొరెడ్డి మూడవ జన్మదినం వేడుకలను వృద్ధాశ్రంలో వృద్ధుల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్ఐ దంపతులను ఆశ్రమ నిర్వాహకురాలు శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఎస్ఐ తండ్రి బత్తుల రామకృష్ణారెడ్డి, అన్న బత్తుల రామ్మోహన్‌రెడ్డి, కుటుంబసభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

అనంతపురం, నవంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రామ్‌నగర్‌లోని బచ్‌పన్ ప్లే స్కూల్‌లో మంగళవారం చిల్డ్రన్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లల విచిత్ర వేషధారణ, ఆటపాటలతో నిరాడంబరంగా వేడుకలు సాగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ దాదాగాంధీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్‌కు వినతీ

తనకల్లు, నవంబర్ 14, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయం నందు ఈ స్టాంప్ వెండర్ సక్రమంగా కార్యాలయానికి రాకుండా ప్రజలకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సబ్ రిజిస్టర్‌కు వినతీపత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా తోపు పారేసు మాట్లాడుతూ చీకటిమానిపల్లి నుండి మేము 10:30 నిమిషాలకు సబ్‌రిజిస్టర్ కార్యాలయానికి వెళినాము, అతనికి ఫోన్ చేస్తే ఫోన్ కట్ చేస్తున్నాడు. ఈ స్టాంప్ సక్రమంగా ఇవ్వకుండా ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ రోజు మంగళవారం ఉదయం 12:40 గంటలకు ఈ స్టాంప్ కార్యాలయం తెరిచి ఉంచడం జరిగింది. కాబట్టి ఇతను పైన వెంటనే చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినతీపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు చంద్రప్ప పాల్గొన్నారు.



సబ్ రిజిస్టర్‌కు వినతీ పత్రం అందజేస్తున్న తోపు పారేసు

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

తనకల్లు, నవంబర్ 14, ప్రభాతవార్త:

జవహాల్ లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించడం, బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది. విద్యార్థులకు భారతదేశ తొలి ప్రదాని ఆయన చేసిన సేవలను వివరించడం జరిగింది. జగనణ మణ జాతీయ గీతా ఆలాపనతో కార్యక్రమం ముగించడమైనది. అనంతరం అనంతపురం మండల విద్యాధికారి లలితమ్మ, ఉపాధ్యాయులు కళ్యాణీలు హాజరయ్యారు. అనంతం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవా గోడ ప్రతులను వీరి చేతుల మీదుగా విడుదలచేయడం జరిగింది. ఈ కార్యమ్రంలో మండల వైద్యాధికారి మస్తాన్‌వలి, పలు పాటశాలల విధ్యార్థివిద్యార్థులు మరియ గ్రంథాలయపాఠలకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటింటా సంక్షేమ పథకాలు

### - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నల్లచెరువు 1 గ్రామ సచివాల పరిధి నందు నిర్వహించు ఆంధ్రప్రదేశ్కి జగనే కావాలంటే రావాలంటే ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. తలుత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. సచివాలయం -1 పరిధిల నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు ఎసియం కావాలన్న నిదర్శనంగా జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి మరో మంచి కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రజలకు కలిసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగేం చేసుకోవడం జరగింది.

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి

ముదిగుబ్బ, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీకి చెందిన గుండ్రాళ్ల గంగన్న (56) రైలు ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గుండ్రాళ్ల గంగన్న గత కొన్ని సంవత్సరాలుగా ఎస్‌సి కాలనీలో నివాసం వుంటున్నాడని ఇతనికి మతిస్థిమితం సరిగాలేదని మంగళవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన సమయంలో రైలుపట్టాలు దాటుతుండగా అదే సమయంలో రైలు రావడంతో మతిస్థిమితం లేని గంగన్న రైలును గమనించకపోవడంతో అతన్ని రైలు ఢీ కొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌సి కాలనీలోని తమ బంధువులు అక్కడికి చేరుకుని రైల్వే పోలీసులతో మాట్లాడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.



మృతి చెందిన గుండ్రాళ్ల గంగన్న

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ముదిగుబ్బ, నవంబర్ 14 ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బొజ్జేనాయక్ ఆధ ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి మండల ఎన్వీనర్ సివి నారాయణరెడ్డి హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సివి నారాయణరెడ్డి ఆధ్వర ్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. వారం రోజుల పాటు జరిగే ఈ వారోత్సవాలను పాఠకులు విజయవంతం చేయాలని వారు కోరారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినిలు అందరూ పాల్గొనాలని గ్రంథాలయ అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ మల్లాగుండ్ల భాస్కర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వారోత్సవాలను ప్రారంబి స్తున్న మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి

## కిడ్స్ కేవ్ పాఠశాలలో బాలల దినోత్సవం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని కిడ్స్ కేవ్ ఇంటరేనేషనల్ ప్రీ అండ్ ప్లే స్కూల్‌లో కరస్పాండెంట్ సోముల అనితరెడ్డి ఆధ ్వర్యంలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పండిట్ జవహర్ లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం అనితరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యారు ్థలు మంచి లక్ష్యాన్ని ఎంచుకుని మంచి క్రమశిక్షణతో కష్టపడి చదివి అటు తల్లిదండ్రులకు, ఇటు పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. భవిష్య త్తులో చిన్నారులే రేపటి పౌరులని చిన్నారుల గురించి తల్లిదండ్రులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్, సిబ్బంది

## తక్షణసాయం రూ.10వేలు అందజేత

నార్పల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మసీదుకట్ట కాలనీలో ఈ నెల 11వతేదీ శనివారం కాలనీకి చెందిన ధర్మవరం పెద్దనల్లప్ప అనారోగ్యంతో మృతి చెందగా వైఎస్ఆర్ బీమా ద్వారా పది వేల రూపాయల తక్షణ సాయం మృతుని భార్యకు మేజర్‌పంచాయతీ సర్పంచు గువ్వల శ్రీరాములు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మైసూర్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలు, మన్నిల శివయ్య, చికెన్ గోపాల్, వార్డు మెంబర్ రాము, సుంకులమ్మ శివ, మోహన్, మిద్దె రమేష్, నల్లప్ప పాల్గొన్నారు.

## గోదావరిని తరలించుకుపోతున్న తెలంగాణ

### - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ

అనంతపురం, నవంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

కృష్ణ జలాల పున:పంపిణీకి సిద్ధం అంటున్న బిజెపి, గోదావరి నదీ జలాలను అడ్డదారిలో మళ్లిస్తున్న ఎందుకు నోరు మెదపడం లేదని ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ ప్రశ్నించారు. అనంతపురంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్ల్ాడుతూ.. విభజన చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంతో గోదావరి నదిని తరలించిపోతుంటే కేంద్రం చోద్యం చూస్తోందని, మరోవైపు సుప్రీం కోర్టు తీర్పుతో సమానమైన బచావత్ ట్రిబ్యూనల్ అవార్డును లెక్క చేయకుండా, మోసపూరితంగా కృష్ణ జలాల పున:పంపిణీకి కేంద్రం పూనుకుందని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ఎన్నికలను దృష్టిలో పె ట్టుకుని, ఆగమేఘాల మీద కృష్ణా జలాల పున:పంపిణీకి ఆర్డినెన్స్ తీసుకొ చ్చిన కేంద్రం, గోదావరి నీటిని తెలంగాణ ప్రభుత్వం ఇష్టానుసారంగా చోర్యం చేస్తున్న, కేంద్రం కళ్లప్పగించి చూస్తోంది. గోదావరి 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 1430 టీఎంసీలనీటిని పున:పంపిణీ చేయడానికి పూనుకోకుండా, బిజెపి రెండు నాలుకల రాజకీయానికి తెరలేపింది అని ఆయన ఆరోపించారు.

## యాడికి మండలంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సుడిగాలి పర్యటన

యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని కొట్టాలపల్లి, వేములపాడు, తిమ్మాపురం, రాయలచెరువు, కూర్మాజిపేట, రామరాజుపల్లి, తూట్రాళ్లపల్లి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. మండలంలోని వేములపాడు, రాయలచెరువు గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సచివాలయాల పరిధిలోని లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందచేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించి ప్రభుత్వ బ్రోచర్లను ప్రజలకు అందచేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ముఖ్యనేతలను కలిసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. జర్నలి స్టులకు ప్రభుత్వం 3 సెంట్ల స్థలం కేటాయించడంతో జర్నలిస్టులు ఎమ్మెల్యే సమక్షంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జర్నలిస్టులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, కాసా చంద్రమోహన్, నగరూరు బ్రహ్మానందరెడ్డి, కెఎల్ఎన్ గౌడ్, సర్పంచులు ఓంకారమ్మ, తలారి అరుణ నాగేష్, సంజీవరాయుడు, రషీద్, మెడికల్‌స్టోర్ రవి, కోటా చౌదరి, కొట్టాలపల్లి ప్రసాద్‌రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షులు నాగేంద్ర, శేషాద్రి, అన్వర్‌బాష, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బలిజ సంఘం సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

యల్లనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగానే జరిగింది. మండల అధ్యక్షురాలు గంగాదేవి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో కొందరు అధికారులు సమావేశానికి వచ్చామా వెళ్లామా అన్నట్లు ఉంటే ప్రజా సమస్యలపై అధికారులను సభ్యులు ప్రశ్నించారు. మండల కేంద్రంలో పారిశుద్ధ్యం లోపించిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్లే గ్రౌండ్‌లో ఎవరుపడితే వారు ఎరువు వదులుతూ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, కావునా ప్లే గ్రౌండ్ ఎంత మేరకు వుందో సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయా శాఖలవారు వారికి సంబంధించిన వాటిని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, ఎంపిడిఓ వీర్రాజు, తహశీల్దార్ సుమతి, రెండవ వైస్‌ఎంపిపి వెంకటరంగయ్య, ఇఓఆర్‌డి విజయశే ఖర్‌నాయుడు, ఎంఇఓ-2 పరమేశ్వర్‌రెడ్డి, ఎపిఓ షబ్బీర్‌బాష, ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, ఇఓ రామకృష్ణుడు, డాక్టర్ లోకేష్‌కుమార్, హౌసింగ్ ఎఇ సుప్రజ, ఎంపిటిసిలు తిమూర్తి, శ్రీదేవి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్

## జూదరుల అరెస్ట్ - రూ.4 వేలు స్వాధీనం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని నంద్యాలరోడ్డులో వున్న పెట్రోల్‌పంపు పక్కన బహిరంగప్రదేశంలో జూదమాడుతున్న వారిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ హమీద్‌ఖాన్ తెలిపారు. డిఎస్‌పి గంగయ్య ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి పేకాటస్థావరంపై దాడులు జరిపి జూదమాడుతున్న సోదనపల్లి రమేష్, కట్టుబడి శ్రీనాథ్, పిచ్చుకుంట్ల అశోక్, రామగిరి మంజునాథ్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 4 వేల రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## పెద్దపేట శ్రీసంజీవయరాయస్వామికి ప్రత్యేకపూజలు

యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట గ్రామంలో వెలసిన శ్రీసంజీవరాయస్వామి ఆలయంలో స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని అర్చకులు శ్రీసంజీవరాయస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు ఆంజనేయస్వామి జీవిత చరిత్ర, ఆధ్యాత్మిక కథను భక్తులకు చదివి వినిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రు ద్రమనాయుడు కుటుంబసభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీసంజీవరాయస్వామి

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి వాసవిక్లబ్ కెసిజిఎఫ్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు టంగుటూరు శృతి పట్టణంలోని నందలపాడులో వున్న సరస్వతి శిశుమంది రంలోని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ సీనియర్ మల్టిపుల్ వైస్‌ప్రెసిడెంట్ భూమా సూర్యనారాయణ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కందుకూరి సుబ్బరామయ్య, వాసవిక్లబ్ అధ్యక్షులు టంగుటూరి చంద్రశేఖర్, సెక్రటరీ పెండేకంటి చంద్రమౌళి, ట్రెజరర్ మల్లిపెద్ది సుబ్బరత్నమయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో బహుమతులు సాధించిన తిమ్మంపల్లి విద్యార్థులు

యల్లనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో తిమ్మంపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యా ర్థులు తమ సత్తా చాటారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం చింతా యపాలెంలో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలను ఈ నెల 11,12 తేదీల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో నెగ్గిన తిమ్మంపల్లి విద్యార్థులు పాల్గొన్నారు. అక్కడ జరిగిన పోటీల్లో అండర్-14లో జి.లక్ష్మీదీపక్, ఎం.లావణ్య, అండర్-17లో పి.యశ్వంత్‌రెడ్డిలు తృతీయ బహుమతులు సాధించారు. రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఇందుకోసం కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డిని ప్రశంసించారు. ఈ సందర్భ ంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైక్లింగ్ పోటీల్లో గెలుపొం దడానికి ఉపాధ్యాయులు తెచ్చిన ఆధునిక సైకిళ్లు ప్రధాన కారణమని ఇందు కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు విజయం సాధించడం పట్ల మండల ఎంఇఓలు పరమేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



బహుమతులను చూపుతున్న విద్యార్థులు

## ప్రారంభమైన కార్తీకమాసం పూజలు



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

కార్తీకమాసం పూజలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారుజాము నుండే శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరి ంచారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజ స్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం మహాద్వారం పక్కన భక్తులు దీపాలు వెలిగించారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్రసాదాలను వితరణ చేశారు. పలువురు భక్తులు ఆలయం ఆవరణలో వున్న రావిచెట్టు, వేపచెట్టుకు పూజలు చేశారు.

## జగనన్న ప్రగతిపథం ర్యాలీ పోస్టర్ల ఆవిష్కరణ

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

ఈ నెల 18వతేదీన విజయవాడలో ఐటి వింగ్ ఆధ్వర్యంలో జరగబోయే జగనన్న ప్రగతిపథం ర్యాలీకి సంబంధించి పోస్టర్లను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్థానిక వైసిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాడికిలో ఘనంగా బాలల దినోత్సవం

యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సాధన కోసం, పారిశ్రామిక అభివృద్ధిలో భారతదేశం వృద్ధి సాధించే విధంగా ఆయన కృషి చేశారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యం ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిద పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో విజన్, న్యూ వికాస్ పాఠశాలల కరస్పాండెంటు విశ్వనాథ్, రామకృష్ణ, ఉపాధ్యాయులు రజిత, అనిత, గీత, అమర్‌రాజు, జాహ్నవి, రవి, రమాదేవి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కరస్పాండెంట్ విశ్వనాథ్

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

యాడికి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఓ ధనలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఎంఇఓ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, సరస్వతీ నిలయాలని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఓ ధనలక్ష్మి

## పేకాట స్థావరంపై దాడులు - రూ.19,560 స్వాధీనం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని నందలపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద బహిరంగప్రదేశంలో జూదమాడుతున్న వారిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ హమీద్‌ఖాన్ తెలిపారు. డిఎస్‌పి గంగయ్య ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి పేకాటస్థావరంపై దాడులు జరిపి జూదమాడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 19,560 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## సంక్షేమపాలనకు జగనన్న కావాల్సిందే - జెడ్‌పిటిసి

యల్లనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

సంక్షేమ పాలన కొనసాగాలంటే రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చింతకాయమంద-1 గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జెడ్‌పిటిసి

## సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

తాడిపత్రిరూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రా భివృద్ధి సాధ్యమని వైసిపి మండల కన్వీనర్ పల్లె నాగేశ్వ ర్‌రెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని బ్రాహ్మ ణపల్లి సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అమలవుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి శివారెడ్డి, పాపిరెడ్డి, తిమ్మెపల్లి నాగార్జునరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

## రైతులకు పంటనష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

నార్పల రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త

కరువు రైతులకు ప్రభుత్వం తణక్షమే పంటల పరిహారం, పంటల బీమా చెల్లించి ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఏపి రైతు సంఘం జిల్లా సమితి పిలుపు మేరకు సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ ధర్నాకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబీలో లక్షల హెక్టార్లలో సాగుచేసిన పంటలు ఎండిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకపోయారన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి వారికి పరిహారంతో పాటు బీమా మొత్తం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సుధాకర్, నార్పల సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, అధ్యక్షులు జోసెఫ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య, గోపాల్, సంజీవరాయుడు, మల్లికార్జున, కాటమయ్య, మాబు, కుళ్లాయప్ప, ఏరనల్లప్ప, శీను, పెద్దక్క, శ్రీదేవి, రాజేశ్వరి, రమాదేవి, మాబి, భారతి, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

